ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 14: సంక్రాంతిని పురస్కరించుకొని ఈ నెల 31వ తేదీ వరకు ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై 40% ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ భిక్షపతి ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో వస్త్రాలు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి, నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కలిసిన క్రికెటర్ సిరాజ్

మహ్మద్ సిరాజ్‌తో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ టౌన్, జనవరి 14: అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు, భారత క్రికెట్ టీం సభ్యుడు మహ్మద్ సిరాజ్ ఆదివారం హుజూరాబాద్ ఎమ్మెల్యే, సీనియర్ మాజీ రంజీ క్రికెట్ క్రీడాకారుడు పాడి కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఇటీవల నిర్వహించిన పలు అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో రాణించిన అతడిని కౌశిక్‌రెడ్డి అభినందించారు.

పూర్వ వీధుల బోర్డులు ఏర్పాటు చేయాలి


బోయవాడలో స్థానికులతో మాట్లాడుతున్న చరిత్ర పరిశోధన సమితి కన్వీనర్ శ్రీనివాసరాజు

కొత్తపల్లి, జనవరి 14: నగరంలోని బోయవాడ, కాపువాడ, కార్ఖానాగడ్డ, సిక్‌వాడీ, షాషామహల్, పాత బజార్‌తో పాటు ప్రధాన వీధుల గురించి నేటి తరానికి తెలిసేలా అధికారికంగా బోర్డులు ఏర్పాటు చేయాలని చరిత్ర పరిశోధన సమితి కన్వీనర్ డా. శ్రీనివాసరాజు కోరారు. ఆదివారం ఆయన నగరంలోని పలు వీధుల్లో పర్యటించారు. ఎంతో చారిత్రక వారసత్వ సంపద గల కరీంనగర్ పట్టణ పూర్వ వైభవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తనవంతుగా 'కరీంనగర్ వీధుల చరిత్ర' పుస్తకాన్ని రాస్తానని తెలిపారు.

అర్చక సంఘం మండలాధ్యక్షుడిగా బాలరాజు

తెలంగాణచౌక్, జనవరి 14: తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం కరీంనగర్ మండలాధ్యక్షుడిగా బాలరాజు ఆచార్యులను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్ కుమారాచార్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో మండలాధ్యక్షుడిగా నియమించిన సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్ కుమారాచార్యులు, జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


కరీంనగర్‌లో భోగి మంటలు వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు, జాగృతి నాయకులు

ఊరూరా భోగి సందడి

- రంగరంగుల ముగ్గులతో కళకళ లాడిన వాకిళ్లు
- కాలనీల్లో ఉత్సాహంగా భోగి మంటలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. పాల్గొన్న ప్రజాప్రతినిధులు

వీణవంక: దేశాయిపల్లిలో గంగిరెద్దుకు ఆహారం అందిస్తున్న ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి

హుజూరాబాద్‌టౌన్/ జమ్మికుంట/ వీణవంక/ సైదాపూర్/ చిగురుమామిడి/ కమాన్‌చౌరస్తా/హౌసింగ్‌బోర్డుకాలనీ/ తిమ్మాపూర్, తెలంగాణచౌక్/ చొప్పదండి, జనవరి 14: జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయాన్నే ఇండ్ల ముందు మహిళలు రంగురంగుల ముగ్గులు తీర్చిదిద్దారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఆవరణలో మహిళా సిబ్బంది భోగి శుభాకాంక్షలు తెలుపుతూ రంగురంగుల ముగ్గులు వేశారు. తెలంగాణచౌక్‌లో భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జాగృతి రాష్ట్ర నాయకురాలు గందె కల్పన, జిల్లా కోశాధికారి అత్తె రాజారాం, జిల్లా పీఆర్వో గాలిపెల్లి రత్నాకర్, యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉయ్యాల విష్ణువర్ధన్, విద్యార్థి విభాగం కో-కన్వీనర్ సత్తు సంతోష్, నాయకులు పసుల పవన్, పెంచికల మల్లేశ్, గాలిపెల్లి జగదీశ్, రవి, సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు. మంకమ్మతోటలో కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ-శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో నాగుల లక్ష్మి, కళావతి, వెంకట్, శంకర్, శ్యాం, ప్రవీణ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని సిద్ధార్థనగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాగి వీరభద్రారావు, ప్రధాన కార్యదర్శి బండ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు భోగిమంటలు వేశారు. హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద గల పాటిమీద శ్రీహనుమాన్ ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేయగా, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మలాశ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం బండ్లు తిరిగే కార్యక్రమాన్ని ప్రారంభించారు. జమ్మికుంట పట్టణం, సైదాపూర్ మండలంలోని వివిధ ఆలయాల్లో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి భోగి పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన గంగిరెద్దుకు ఆహారంగా ధాన్యం తినిపించి, బసవన్న ఆశీర్వాదం అందుకున్నారు. వేడుకల్లో జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో డైరెక్టర్లు పాల్గొని ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి సందర్భంగా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యంలో యువకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బోయిని రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు. నవాబ్‌పేటలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, ఎంపీటీసీ మంకు స్వప్న, పోటీల నిర్వాహకులు కూతురు శ్రీనివాస్ రెడ్డి, గూల్ల వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకుడు మంకు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్, చొప్పదండి మండలాల్లో ప్రజలు భోగి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.

హుజూరాబాద్‌టౌన్: సిద్ధార్థనగర్‌లో భోగి మంటలు వేసిన కాలనీవాసులు

తిమ్మాపూర్: నస్తులాపూర్‌లో భోగి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

మంత్రిని కలిసిన పీఆర్టీయూ నాయకులు


మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

కమాన్‌చౌరస్తా, జనవరి 14: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని పీఆర్టీయూ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి విన్నవించారు. ఇక్కడ సంఘం నాయకులు కేతిరి తిరుపతిరెడ్డి, జయేందర్ రెడ్డి, చొల్లేటి శ్రీనివాస్, పులిపాక కిషన్, హరికృష్ణ, వరుకోలు నాగరాజు, వినోద్, రాంరెడ్డి, మొగిలి, కాంతయ్య, వేణుగోపాలాచారి, శ్రీనివాస్ తదితరులున్నారు.

మంత్రిని కలిసిన ఆర్టిసీ కార్మిక సంఘం నాయకుడు

తెలంగాణచౌక్, జనవరి 14: నగరంలోని నివాసంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ ఎంప్లాయీస్ (ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కని మల్లేశం ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సమస్యలను విన్నవించగా, పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు

వీణవంక: రెడ్డిపల్లిలో శ్రీరాముడి అక్షింతలు ఊరేగిస్తున్న సర్పంచ్ పోతుల నర్సయ్య, గ్రామస్తులు

వీణవంక/ సైదాపూర్, జనవరి 14: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రాములోరి అక్షింతల ఊరేగింపు, పంపిణీ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం వీణవంక మండలం రెడ్డిపల్లిలో శ్రీరాముడి అక్షింతలను ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం అక్షింతలను ట్రస్ట్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుల నర్సయ్య, ఎంపీటీసీ ఒడ్డెపల్లి లక్ష్మీ భూమయ్య, నాయకులు సంపత్, సదానందం, తదితరులు పాల్గొన్నారు. అలాగే సైదాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో అయోధ్య రాముడి అక్షింతలను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. తర్వాత ఇంటింటికీ పంపిణీ చేశారు.

ఉత్సాహంగా హాకీ పోటీలు

హాకీ క్రీడాకారులతో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టీటీడీ మాజీ అనుసంధానకర్త దొంత రమేశ్

హుజూరాబాద్ టౌన్, జనవరి 14: సంక్రాంతిని పురస్కరించుకొని హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో హుజూరాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వన్ డే టోర్నమెంట్ ఫెస్టివల్ కప్ 5ఏ సెట్ హాకీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టీటీడీ మాజీ అనుసంధానకర్త దొంత రమేశ్ ప్రారంభించారు. క్రీడాకారుల కోసం రూ. 10 వేల విలువైన యూనిఫాం, స్టాకింగ్స్‌ను రమేశ్ అందజేశారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో సన్నీ టీం 1 పాయింట్‌తో విజయం సాధించగా, బన్నీ టీం రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమంలో హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, కోచ్ టీ శ్రీనివాస్, హుజూరాబాద్ హాకీ క్లబ్ ఆర్గనైజ్ సెక్రటరీ పీఈటీ వేముల రవికుమార్, సీనియర్ హాకీ ప్లేయర్, మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సామాజిక వేత్తలు వర్దినేని రవీందర్‌రావు, రావుల లింగారెడ్డి, సీనియర్ హాకీ ప్లేయర్ రవికుమార్, గుడ్డెల్లుల సమ్మయ్య, భూసారపు శంకర్, ఎండీ సాజిత్, బీ తిరుపతి, టీ కుమార్, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

పర్లపల్లిలో వాలీబాల్, క్రికెట్ పోటీలు ప్రారంభం

ట్రోఫీని ఆవిష్కరిస్తున్న సీనియర్ క్రీడాకారులు

తిమ్మాపూర్ రూరల్, జనవరి 14: పర్లపల్లి గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని ఆదివారం వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేశ్, నాయకుడు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన భాషా పండితులను రిలీవ్ చేయాలి

కమాన్‌చౌరస్తా, జనవరి 14: బదిలీ అయిన భాషా పండితులను రిలీవ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు నెరువట్ల చైతన్య ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఇక్కడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేవూరి కరుణాకర్, శ్రీనివాస జియ్యంగార్, గంగారం, శ్యాంసుందర్, సునీత, అబ్దుల్ వలీ, రేణుక, భూపేందర్ కౌర్ ఉన్నారు.

ఎమ్మెస్సార్‌కు ఘన నివాళి

రాంనగర్, జనవరి 14: మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఎం సత్యనారాయణ రావు జయంతి వేడుకలను ఆదివారం నగరంలోని డీసీసీ కార్యాలయంతో పాటు పలుచోట్ల నిర్వహించారు. ఎమ్మెస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మడుపు మోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులు అభినందిస్తున్న పాఠశాల చైర్మన్, డైరెక్టర్లు

కొత్తపల్లి, జనవరి 14: నగరంలోని కోరా ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగేశ్వరి, శ్రీహిత రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ తెలిపారు. కాగా, ఆదివారం వారు విద్యార్థులను పుష్పగుచ్ఛం, మెమెంటో అందజేసి అభినందించారు.

డాక్టరేట్ అందుకున్న అధ్యాపకుడికి..

తిమ్మాపూర్, జనవరి14: ఎల్ఎండీ కాలనీలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడు సంపత్ రెడ్డి ఇటీవల డాక్టరేట్ అందుకున్నారు. కాగా, ఆదివారం ఆయనను కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ రాజు అభినందించారు.

కమనీయం.. రమణీయం

- ఆలయాల్లో గోదారంగనాథుల కల్యాణోత్సవం


మంకమ్మతోట వేంకటేశ్వరాలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

ఇల్లందకుంటలో గోదారంగనాథుల కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

ఇల్లందకుంట/ జమ్మికుంట/ చిగురుమామిడి/ కమాన్‌చౌరస్తా/శంకరపట్నం/ కరీంనగర్ రూరల్, జనవరి 14: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అపరభద్రాద్రి ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం గోదారంగనాథుల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. కల్యాణంలో 37 జంటలు పాల్గొనగా, తలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఏవో కందుల సుధాకర్, సర్పంచ్ శ్రీలతాసురేందర్‌రెడ్డి, అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధరాచార్యులు, సీతారామాచార్యులు, లోకాచార్యులు, సిబ్బంది మోహన్, రాజన్న, భక్తులు పాల్గొన్నారు. నగరంలోని తిరుమల్‌నగర్‌లో గల శ్రీనిలయంలో మయూరగిరి పీఠాధిపతి నమిలికొండ రమణాచార్యుల ఆధ్వర్యంలో గోదారంగనాథుల కల్యాణం జరిపించారు. బోగ శ్రీనివాస్, దేవసపల్లి రమేశ్, కట్ట వాణిశ్రీ అన్నమాచార్య కీర్తనలు అలరించాయి. విద్యానగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో వానమామలై పవన్‌కుమారాచార్యుల ఆధ్వర్యంలో గోదారంగనాథుల కల్యాణం జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాం భద్రయ్య, గుడిపాటి శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మడతల మీరయ్య, అంజిబాబు, సింగిరెడ్డి రాంరెడ్డి, ఉప కార్యదర్శులు గడప సత్యనారాయణ, గడ్డం గోపాల్, రుద్రోజు ఉత్తమాచారి, కోశాధికారి జూలూరు సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు. మంకమ్మతోట వేంకటేశ్వరాలయంలో అర్చకులు పీచర నరసింహాచార్యులు, రామాచార్యుల ఆధ్వర్యంలో గోదారంగనాథుల కల్యాణం జరిపించారు. ఆలయ ధర్మకర్త పిట్టల శ్రీనివాస్, ఈవో నాగారపు శ్రీనివాస్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీమత్స్య గిరీంద్రస్వామి గుట్టపై, కేశవపట్నంలోని జియ్యర్‌స్వామి మఠంలో గోదారంగనాథుల కల్యాణం నిర్వహించారు. ఆలయాల్లో అర్చకులు శేషం మురళీధరాచార్యులు, రామానుజాచార్యులు, శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, గీతామందిర్‌లో అర్చకులు హరికృష్ణమాచార్యులు , వేణుగోపాలాచార్యులు, సంతోష్‌కుమార్ శర్మ వేద మంత్రోచ్ఛారణల మధ్య గోదా రంగనాథుల కల్యాణం నిర్వహించగా, భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మహోన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిగురుమామిడి మండలం సుందరగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె సంపత్, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, ధర్మకర్తలు మాధవ్, గొల్లబత్తిని మహేశ్, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, మంతెన మహేందర్, బొల్లం వెంకటలక్ష్మి, ఆలయ మాజీ చైర్మన్లు కంది తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి రాజయ్య, శ్రీరామోజు రాజ్‌కుమార్, నరసింహాచార్యులు, నరసింహాచారి, నవీన్‌కృష్ణ, చిలుక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.కరీంనగర్ రూరల్ మండలం చెర్లభూత్కూర్‌లోని చెన్నకేశవ స్వామి ఆలయంలో గోదాదేవిరంగనాథుల కల్యాణాన్ని వేద పండితులు కమలాకరాచార్యులు, సుధాకరా చార్యులు, శ్రీనివాసాచార్యులు వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో గోదారంగనాథుల కల్యాణం జరిపిస్తున్న వేదపండితుడు రమణాచార్యులు

నిత్యావసర సరుకుల పంపిణీ

విద్యానగర్, జనవరి 14: జిల్లా కేంద్రంలోని బాలసదన్‌లో ఆదివారం ప్రముఖ ఫిజిషీయన్, ఎండీ డాక్టర్ రఘురామన్ మనుమరాలు సుమేధా జన్మదిన వేడుకలు నిర్వహించారు. బాల సదన్‌కు నిత్యావసర వస్తువులు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు.

అంగన్‌వాడీ సిబ్బందికి ముగ్గుల పోటీలు

కలెక్టరేట్, జనవరి 14: కోతిరాంపూర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బందికి శ్రీకృష్ణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, రమ, రాణి, సిబ్బంది, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

ముగ్గులు వేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

కలెక్టరేట్, జనవరి 14: శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం సత్వరమే పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు సంఘం ప్రతినిధులు ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రామకృష్ణ, మదార్, వెంకటకృష్ణమోహన్, లాల్‌జాన్ పాషా, మహ్మద్ ముజాహిద్, నర్సింహారావు, తదితరులున్నారు.

కొత్తకొండ జాతరకు ప్రత్యేక బస్సులు

జాతరకు బస్సును ప్రారంభిస్తున్న డీఎం

హుజూరాబాద్‌టౌన్, జనవరి 14: కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హుజూరాబాద్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. బస్టాండ్‌లో ఆదివారం ఆయన జాతరకు వెళ్లే 20 బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో టీఐ-2 వీబీఆర్ రెడ్డి, కంట్రోలర్ జీఎస్ రెడ్డి, సంతోష్, తిరుపతి, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎంపీ అసత్య ప్రచారం మానుకోవాలి

- తీగలగుట్టపల్లిని బల్దియాలో విలీనం చేయడంతోనే రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరు
- మేయర్ యాదగిరి సునీల్ రావు

మేయర్ సునీల్ రావు

కార్పొరేషన్, జనవరి 14: తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో ఎంపీ బండి సంజయ్ అసత్య ప్రచారం చేస్తున్నారని మేయర్ యాదగిరి సునీల్ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 జనవరి 20న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయడంతో పాటు అడ్మినిస్ట్రేషన్ మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. జీవో నంబర్ 221 ద్వారా మొత్తం రూ. 154.74 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 126.74 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 28 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో సీఆర్ఐఎఫ్ వాటా ఎంత, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత అనేది ప్రభుత్వం ఇచ్చిన జీవోలో ఉన్నట్లు పేర్కొన్నారు. 2014 నుంచి కేసీఆర్ ప్రభుత్వం తీగలగుట్టపల్లి-కరీంనగర్ మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జి కావాలని సౌత్ సెంట్రల్ రైల్వే శాఖను అనేకసార్లు కోరినట్లు తెలిపారు. అప్పటి ఎంపీ వినోద్‌కుమార్ అనేక సార్లు రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రైల్వే శాఖ ఒప్పుకోలేదని పేర్కొన్నారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తీగలగుట్టపల్లి ప్రాంతాన్ని కేవలం రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసమే కరీంనగర్ బల్దియాలో విలీనం చేశారని స్పష్టం చేశారు. అనంతరం వినోద్‌కుమార్ మరల ప్రతిపాదనలు పంపగా కేంద్ర ప్రభుత్వం గత్యంతరం లేక కండీషన్లు పెట్టి మరీ రాష్ట్ర ప్రభుత్వానికి సాంక్షన్ ఆర్డర్ ఇచ్చిందని గుర్తు చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ ప్రత్యేక నిధులు కేటాయించలేదన్నారు. మన రాష్ట్రానికి విధిగా రావాల్సిన సెంట్రల్ రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి కేవలం 126.74 కోట్లు విడుదల చేసి, రాష్ట్ర ప్రభుత్వం రూ. 28 కోట్లు ఇవ్వాలని కొర్రిలు పెట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వాటా కలుపుకొని రూ. 154.74 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన జీవో నంబర్ 221 జారీ చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ఎంపీ బండి సంజయ్ రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

తిరుమలకు తరలిన జ్ఞానసరస్వతీ సేవాసమితి సభ్యులు

చొప్పదండి, జనవరి 14: అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా తిరుమలలో నిర్వహించే కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనేందుకు చొప్పదండికి చెందిన జ్ఞాన సరస్వతీ మహిళా సేవాసమితి సభ్యులు ఆదివారం తరలివెళ్లారు. ఇందులో వీహెచ్‌పీ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, కొల్లూరి ఆనందం, చీకట్ల లచ్చయ్య, నలుమాచు సుధాకర్, కటకం మల్లికార్జున్, బొల్లం సాంబమూర్తి, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, గాజుల రాజు, చిలుకనూరి లక్ష్మీరాజం, సుమిత్రమ్మ, సరోజన, గాజుల రమాదేవి, విజయలక్ష్మి, జయలక్ష్మి, శారద, దండె సత్తమ్మ, సుభద్ర తదితరులున్నారు.

చిత్రలేఖన పోటీలు

కమాన్‌చౌరస్తా, జనవరి 14: తెలంగాణ ఆర్ట్ వర్క్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడిపై చిత్రలేఖ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాడూరి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు జూనియర్స్ విభాగం, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు సీనియర్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. రాముడు, సీతారామలక్ష్మణ సమేత హనుమాన్, ప్రతిష్ఠించబోయే శ్రీరాములవారి పాదుకల చిత్రం, వీటిలో ఏదైనా ఒక అంశాన్ని ఏ-4 సైజు పేపర్‌లో చిత్రీకరించి రంగులు వేయాలని చెప్పారు. ఆ చిత్రాలను ఈనెల 20లోగా టీపీపీవేటా ఉమ్మడి జిల్లా కార్యాలయం, ఇంటి నెంబర్ 2-7-146, కళాభారతి ఎదురుగా, బస్టాండ్ పక్కన, కరీంనగర్ 505001 అడ్రస్‌కు పంపాలని సూచించారు. పూర్తి వివరాలకు 9849302904 నంబర్‌లో సంప్రదించ